# చట్టాలు - అధికరణలు

1. మనదేశంలో సుమారుగా ఎంతమంది బాల కార్మికులుంటారని అంచనా ?

జ. 2 కోట్లకు పైగా

2. బాలల హక్కుల ప్రకటనను నానాజాతి సమితి ప్రకటించిన సంవత్సరం?

జ. 1924

3. బాలల హక్కుల ప్రకటనను ఐక్యరాజ్య సమితి ప్రకటించిన సంవత్సరం?

జ. 1959

## బాలల హక్కులకు సంబంధించిన ఆర్టికల్స్

ఆర్టికల్– 2 : ఎటువంటి విచక్షణ లేకుండా పిల్లలందరూ హక్కులను అనుభవించడం

ఆర్టికల్– 6 : జీవించే హక్కు

ఆర్టికల్– 7 : పుట్టుకను నమోదు చేయించుకొని, జాతీయత గుర్తింపు పొందే, తన తల్లిదండ్రులెవరో తెలుసుకునే హక్కు

ఆర్టికల్– 8 : తన గుర్తింపును, కుటుంబ సంబంధాలను కాపాడుకునే హక్కు

ఆర్టికల్– 9 : తల్లిదండ్రుల నుంచి విడిపోకుండా రక్షించుకునే హక్కు

ఆర్టికల్– 10 : కుటుంబ పునరేకరణకు జాతీయ సరిహద్దులను దాటేందుకు హక్కు

ఆర్టికల్– 11 : పిల్లలను విదేశాలకు అక్రమంగా రవాణా చేయడం నిషేధించడం

ఆర్టికల్– 12 : వయసు, పరిణతినను సరించి అభిప్రాయాలను వ్యక్త పరిచే హక్కు, న్యాయపరమైన పరిపాలనా పరమైన వాజ్యాల్లో తన అభిప్రాయాలను చెప్పుకునే హక్కు

ఆర్టికల్– 13 : వాక్ స్వాతంత్ర్యం

ఆర్టికల్– 14 : ఆలోచన, మనస్సాక్షి, మత స్వాతంత్ర్యం

ఆర్టికల్– 15 : సంస్థలను స్థాపించుకునే, ఒక చోట సమావేశమయ్యే హక్కు

ఆర్టికల్– 16 : ఏకాంత వాస హక్కు

ఆర్టికల్– 17 : బహుళ ప్రచార సాధనాల నుంచి సమాచారాన్ని పొందే హక్కు

ఆర్టికల్– 18 : తల్లిదండ్రుల సంరక్షణకు హక్కు

ఆర్టికల్– 19 : అన్ని రకాల హింస, నింద, నిర్లక్ష్యాలను నిషేధించడం

ఆర్టికల్– 20 : కుటుంబ పర్యావరణాన్ని కోల్పోయిన పిల్లలకు రాజ్యం నుంచి ప్రత్యేక సహాయాన్ని, సంరక్షణను పొందే హక్కు

ఆర్టికల్– 21 : దత్తత తీసుకునే సమయంలో హక్కులు

ఆర్టికల్– 22 : శరణార్థులైన పిల్లల హక్కులు

ఆర్టికల్– 23 : మానసిక శారీరక వికలాంగ పిల్లల హక్కులు

ఆర్టికల్– 24 : ఉన్నత ప్రమాణాలతో కూడిన ఆరోగ్యాన్ని పొందే హక్కు

ఆర్టికల్– 25 : శారీరక లేదా మానసిక ఆరోగ్యం కోసం చేసే చికిత్సను నియమిత కాలంలో సమీక్షించుకునే హక్కు

ఆర్టికల్– 26 : సామాజిక భద్రతా హక్కు

ఆర్టికల్– 27 : తగు జీవన ప్రమాణాలకు హక్కు

ఆర్టికల్– 28 : విద్యాహక్కు

ఆర్టికల్– 29 : పిల్లల విద్యా లక్ష్యాలు

ఆర్టికల్– 30 : జాతి, మత, భాషాపరమైన మైనార్టీ వర్గాల పిల్లల హక్కులు

ఆర్టికల్– 31 : విశ్రాంతిని, వినోదాన్ని హాయిగా గడిపే హక్కు సాంస్కృతిక జీవనంలో పాల్గొనే హక్కులు

ఆర్టికల్– 32 : ఆర్థిక దోపిడీ నుంచి రక్షణ

ఆర్టికల్– 33 : norcotic drugs, psychotropic substances నుంచి రక్షణ

ఆర్టికల్– 34 : లైంగిక దోపిడీ, నిందల నుంచి రక్షణ

ఆర్టికల్– 35 : లైంగిక వ్యాపారం నుంచి రక్షణ

ఆర్టికల్– 36 : ఇతర రూపాల దోపిడీలనుంచి రక్షణ

ఆర్టికల్– 37 : క్రూరమైన, అమానుషమైన, అవమానకరమైన పద్ధతుల నుంచి స్వాతంత్ర్యం

ఆర్టికల్– 38 : యుద్ధ సంఘర్షణ సన్నివేశాల్లో పిల్లల హక్కులు

ఆర్టికల్– 39 : నిందనుంచి స్వస్థత పొందటానికి అవసరమైన చికిత్స పొందే హక్కు

ఆర్టికల్– 40 : క్రిమినల్ న్యాయం ముందు నేరాన్ని మోపబడ్డ పిల్లల హక్కులు

# విద్యా హక్కు

1. మనదేశంలో 6–14 సంవత్సరాల వయోపరిమితి కలిగిన పిల్లల సంఖ్య?

జ. 42 మిలియన్లు

2. భారత రాజ్యాంగంలో బాలల సంక్షేమానికి, ప్రాథమిక హక్కులకు సంబంధించిన ప్రకరణలు?

జ. 3 వ భాగంలో 14 నుంచి 32 ప్రకరణల వరకు

3. ఏ ప్రకరణ ప్రకారం బాలల సంక్షేమం కోసం ప్రత్యేక శాసనం చేసే అధికారం ఉంది?

జ. 15(3)

4. బాల బాలికలను వ్యాపార వస్తువులుగా మార్చడం వారిచేత నిర్బంద సేవలు చేయించడం ఏ ప్రకరణ ప్రకారం చట్టవ్యతిరేకం?

జ. 23వ ప్రకరణ

5. ఏ ప్రకరణ ప్రకారం 14 ఏళ్లలోపు పిల్లలను కర్మాగారాలు, ఇతర ప్రమాదకరమైన పనుల్లో నియమించడం నిషేదం?

జ. 24వ ప్రకరణ

6. బాలబాలికలకు 14 సంవత్సరాల వరకు ఉచిత నిర్బంధ విద్య అమలు చేయాలని తెలిపే ప్రకరణ?

జ. 45వ ప్రకరణ

## బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు

1. మొదటి పంచవర్ష ప్రణాళికలో శిశు సంక్షేమ సేవల భాద్యతను స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చారు?
2. 2, 3, 4 పంచవర్ష ప్రణాళికల్లో శిశు సంక్షేమ సేవలను అందించే బాధ్యతను ప్రభుత్వం చేపట్టింది.
3. 1975లో సమగ్ర శిశు సంక్షేమ సేవా కార్యక్రమాన్ని (ICDS) దేశవ్యాప్తంగా ప్రారంభించింది.
4. 1979లో అంతర్జాతీయ బాలల సంవత్సరంసందర్భంగా జాతీయ పిల్లల నిధి(NCF)ను ఏర్పాటు చేసింది.
5. 1990లో UNO ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బాలల అభ్యున్నతికి మరో ముందడుగు
6. 1992లో జాతీయ బాలల కార్యచరణ పథకాన్ని రూపొందించింది.
7. 5వ ప్రణాళికలో వివిధ బాలల వికాస సేవా కార్యక్రమాన్ని ఒకే త్రాటి మీదకు తీసుకురావడం బాలల హక్కుల విషయంలో సముదాయాన్ని శక్తిమయం చేయడం అనే అంశాలకు ప్రాధాన్యాలు.
8. 8,9 ప్రణాళికలో జాతి భవితకు శిశు వికాస సామర్థ్యాన్ని సాధించడానికి పిల్లల సంరక్షణ కార్యక్రమాలను చేపట్టింది.

## బాలల హక్కులు

| | |
|---|---|
| జీవించే హక్కు | : జీవించడం, ఆరోగ్యం, పౌష్టికాహారం, పేరు, జాతీయతను పొందే హక్కు |
| అభివృద్ధి చెందే హక్కు | : విద్యా హక్కు, సంరక్షణ, విశ్రాంతి, ఉల్లాసంగా ఉండే హక్కు |
| రక్షణ పొందే హక్కు | : వంచన, హీనత, నిర్లక్ష్యాలనుంచి, రక్షణ పొందే హక్కు |
| పాల్గొనే హక్కు | : భావాలను వ్యక్త పర్చడం , సమాచారం పొందడం, ఆలోచించడం, మతపరంగా పాల్గొనే హక్కు |

## బాలల చట్టాలు

1. ఐకరాజ్య సమితి రూపొందించిన బాలల హక్కుల చట్టం?

జ. 1989- బాలల హక్కుల చట్టం

2. 1990లో ఐక్యరాజ్య సమితి పేర్కొన్న డిక్లరేషన్ ?

జ. అందరికీ విద్య

3. వైకల్యం ఉన్న వ్యక్తులకు తత్సమాన అవకాశాలు కల్పించే చట్టం ఏ సంవత్సరం?

జ. 1993

4. వైకల్యం ఉన్న పిల్లల విద్యా ఉద్యోగాల్లో సమాన అవకాశాలు కల్పించే చట్టం చేసిన సంవత్సరం?

జ. 1995

5. పలు రకాలైన వైకల్యాలు ఉన్న పిల్లల కోసం రూపొందించిన 1999లో ఏర్పడిన చట్టం?

జ. నేషనల్ ట్రస్ట్ చట్టం

6. జాతీయ సాక్షరతా మిషన్ ప్రారంభించిన సంవత్సరం?

జ. 1988

7. స్త్రీలకు, పిల్లలకు, రాజ్యం ప్రత్యేక సదుపాయాలను కల్పించొచ్చు. అని తెలిపే రాజ్యాంగ ప్రకరణ?

జ. 15(3)

8. జాతీయ విద్యా మిషన్ ప్రారంభమయిన విశ్వ విద్యాలయం?

జ. 2009, ఫిబ్రవరి, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

9. UNICEF కు నోబెల్ శాంతి బహుమతి లభించిన సంవత్సరం?

జ. 1965

10. ఐరాస అంతర్జాతీయ అక్షరాస్యత దశాబ్దం?

జ. 1974-84

11. భారతదేశంలో అత్యధికంగా బాల కార్మికులు ఉన్న రాష్ట్రం?

జ. ఆంధ్రప్రదేశ్

12. 2001-2010 దశాబ్దాన్ని సార్క్ ఏ విధంగా గుర్తించింది?

జ. పిల్లల హక్కుల దశాబ్దం

13. ప్రపంచ మానవ హక్కుల దినం ఏ రోజు?

జ. డిసెంబర్ 10

14. భారత పార్లమెంట్‌లో విద్యాహక్కు చట్టం ఆమోదించిన సంవత్సరం?

జ. 2 ఆగస్టు 2009

15. సమాన విద్యావకాశాలు మొదటిసారిగా ఉద్దేశించిన కమిషన్?

జ. 1944 సార్జెంట్ రిపోర్ట్

16. 1988లో ప్రారంభించిన రాజీవ్‌గాంధీ టెక్నాలజీ మిషన్ ప్రధాన లక్ష్యం?

జ. గ్రామీణ ప్రజలకు విద్యా సాధికారత

17. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన సంవత్సరం?

జ. 2005

18. మానవ హక్కుల మండలి(ఐరాస)తొలి సమావేశం జరిగిన స్థలం?

జ. 2006 జూన్ 19, జెనీవా

SAKSHI